# సింగరేణిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్

- ఏడాదికి 90 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్ సద్వినియోగం
- సుమారు 70 లక్షల రూపాయల వరకు ఆదా
- ట్రయల్ రన్ విజయవంతం కావడంతో సింగరేణి వ్యాప్తంగా
- సీఎండీ ఎన్.బలరామ్



4లో




ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 26-11-2025 | పేజీలు: 16


# పంచాయతి కోడ్ కూసింది

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 25 ,( ప్రజాజ్యోతి ).

గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ మంగళవారం నుంచి అమలు లోకి రానుంది..రాష్ట్ర ఎన్నికల కమీషన్ పంచాయుతి ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల చేసింది . మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ చేయాలని సూచించింది. మొదటి విడత నవంబరు 27 నుండి రెండవ విడత 30 నుండి , మూడవ విడత డిసెంబరు 3 నుండి నామినేషన్ల నేషన్లు స్వీకరించాలని పేర్కొన్నారు.దీంతో ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రభుత్వ ప్రచార సంబంధిత సామాగ్రి ప్రభుత్వ కార్యాలయాల్లో కనిపించిన వద్దని అధికారులు తెలిపారు .




# రెండు నెలల జీతాలను చెల్లించాలి
# సమస్యలను పరిష్కరించాలి

- మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్
- మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు ధర్నా,నిరసన
- ధర్నాతో పనులు నిలిచి పోయి పేరుకు పోయి దర్శనం ఇచ్చిన చెత్త కుప్పలు




3లో



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యం

✦ సేవా భారతి సభ్యులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యమని సేవా భారతి సభ్యులు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు .ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యా అందించాలనే లక్ష్యంతో మంగళవారం మంచిర్యాల పట్టణం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ ల్యాబ్ కోసం సేవ భారతి ఆధ్వర్యంలో చబ్ ఇన్సూరెన్సు కంపెనీ సహకారంతో ప్రతి పాఠశాలకు 10 ల్యాప్ టాప్ లు, 43 ఇంచ్ లేడ్ స్క్రీన్, ఇంటర్నెట్ కనెక్షన్ అందించి విద్యార్థులకు కంప్యూటర్ బోధనకు ఇనస్ట్రక్టర్ ను ఏర్పాటు చేశారు .ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నామని సేవా భారతి సభ్యులు రఘునాథ్ వెరబెల్లి ఈ సందర్భంగా తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాన్ని



అందించేందుకు సేవ భారతి కృషి చేస్తోందన్నారు. జిల్లాలోని మొత్తం 12 పాఠశాలలో సేవ భారతి ఆధ్వర్యంలో డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్య అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీరిశెట్టి రాజ్ కుమార్, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, జయరామ రావు, బెల్లకొండ మురళి, రాకేష్ రెన్వ, దుర్గా ప్రసాద్, మందల స్వాతి, అవిడపు రాజబాబు, బోయిని దేవేందర్, శివ శంకర్, బింగి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసే దిశగా ఈ చట్టాలను తెచ్చారు

✦ కేంద్ర ప్రభుత్వం తీరుపై భగ్గుమన్న సింగరేణి కార్మికులు

✦ నూతన నాలుగు లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేసిన జెఏసి నాయకులు

**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసే దిశగా ఈ చట్టాలను తీసుకురావడం జరిగిందని జెఏసి నాయకులు అన్ని కార్మిక సంఘాలతో ఏర్పాటు అయిన జెఏసి నాయకులు నాయకులు అన్నారు . కేంద్ర ప్రభుత్వం తీరుపై సింగరేణి కార్మికులు భగ్గుమన్నారు . కేంద్ర ప్రభుత్వం నూతనంగా 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చుడానికి నిరసిస్తూ సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని అన్ని గనులు , డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి 4 లేబర్ కోడ్ల ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జట్టి శంకర్రావు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్ర పూర్వం నుంచి కార్మికులు అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను మారుస్తూ కార్మికులకు అందాల్సిన మౌలిక సదుపాయాలను సౌకర్యాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి, కార్మికుల మీద లేబర్ కోడ్ల రూపంలో పని గంటల పెంపుకు తీసుకు వస్తున్న బిజెపి ప్రభుత్వం తీరు పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల



కార్మికులు అనేక హక్కులు కోల్పోతారని, దేశంలోని సంఘటిత, అసంఘటితరంగా కార్మికులు ఈ 4 కోడ్ల వల్ల తీవ్రంగా నష్టపోతారని, కార్మికులు కనీసం సమ్మె చేసే హక్కు కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు . ప్రధానంగా గ్రాట్యూటీ చట్టం, బోనస్ చట్టం, పేమెంట్ ఆఫ్ వేజెస్, వర్క్ మెన్ కాంపెన్సేషన్ చట్టం వంటి అనేక హక్కులు కోల్పోతారని, కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే 4 లేబర్ కోడ్లను రద్దుచేసి పాత చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, ఐఎన్టిసి నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, గరిగే స్వామి, టీబీజీకేఎస్ నాయకులు బండి రమేష్, పానుగంటి సత్తయ్య, వెంగళ కుమారస్వామి, సిఐటియు నాయకులు బాణేష్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినిపించేది వాగ్దానాలే! పరిష్కారాలు మాత్రం కనిపించవే?

**మంచిర్యాలరూరల్ నవంబర్ 25(ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలు నేరుగా వినిపించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం, ప్రస్తుతం "అర్జీలు తీసుకునే కార్యక్రమం"గానే మిగిలిపోయిందనే నిపుణుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వందలాది మంది ప్రజలు ఉదయం నుంచే లైన్‌లో నిలబడి కలెక్టర్‌కు తమ సమస్యలు ఇచ్చిన తర్వాత వారికిచ్చేది ఆశ కాదు.నిస్పృహే!" పలుమార్లు దరఖాస్తులు అందించిన ఫలితం జీరో " ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.దూర ప్రాంతాల నుంచి ప్రయాణించి, పలుమార్లు ప్రజావాణికి వచ్చినా ఫైళ్లు ముందుకు కదలడం లేదని ప్రజలు మండిపడుతున్నారు."దరఖాస్తు తీసుకొని భరోసా ఇస్తారు...తర్వాత ఎవరూ పట్టించుకోరు.నాలుగు సార్లు ఇచ్చినా పరిష్కారం లేకపోతే ప్రజావాణి ఎందుకని?" అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి సమావేశంలో కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వగా,ఆ ఆదేశాలు చాలా శాఖల్లో అమలుకాకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు."ఆదేశాలు ఇచ్చినా పని జరగదు ఫైళ్లు అక్కడే పడేస్తారు" అనే మాటలు వినిపిస్తున్నాయి. ప్రజావాణి రోజున కలెక్టర్ కార్యాలయం బయట ట్రాఫిక్‌లా రద్దీ%ా% కానీ దరఖాస్తులపై చర్యలు మాత్రం నత్తనడక. ఫిర్యాదుల పర్యవేక్షణ లేకపోవడం, బాధ్యతల నిర్లక్ష్యం ప్రధాన కారణమని ప్రజలు అంటున్నారు.



# 78 ఏళ్ల నుండి బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**జన్నారం,నవంబర్25(ప్రజాజ్యోతి):** స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తుందని, 78 సంవత్సరాల లో కాంగ్రెస్ పార్టీ స్వతహాగా 55 సంవత్సరాలు పరిపాలించి దేశంలోనే మెజార్టీ బీసీ కులాల వారిని రాజకీయంగా, ఆర్థికంగా ,సాంఘికంగా ఎదగకుండా బీసీ కులాలను వారిని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి లో జరిగిన సభలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ ఎన్నికలను పాత పద్ధతిలోనే రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధమవుతుండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. డిసెంబర్ లో పార్లమెంటు సమావేశాలు జరగనున్న సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ తరఫున పార్లమెంటులో కొట్లాడి చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి అన్ని పక్షాల మద్దతుతో బీసీలకు రిజర్వేషన్లను సాధ్యమయ్యే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు కోడూరి చంద్రయ్య, కొంతం శంకరయ్య, కడార్ల నరసయ్య, నైనాల తిరుపతి, గోపి సత్యనారాయణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు

# సమతా వాది పోతులూరి వీరబ్రహ్మాం వారసత్వాన్ని కొనసాగించాలి



**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** నేటికి 400 యేళ్ల క్రితమే సామాజిక అసమానతలను ఎదిరించిన సామాజిక విప్లవకారుడిగా పోతులూరి వీరబ్రహ్మాం చరిత్రలో నిలిచిపోయాడని బీసీ సంఘాల నాయకులు అన్నారు. బీసీ ఐక్యవేదిక అధ్వర్యంలో మంచిర్యాల చార్వాక ట్రస్టు హాల్లో మంగళవారం పోతులూరి వీరబ్రహ్మాం 417 వ జయంతి సభను నిర్వహించి మాట్లాడారు. అగ్రవర్ణ దురహంకారుల అన్యాయాలని, కుల వివక్షనూ ఆనాడే ప్రశ్నించారని, మనుషులందరూ సమానమేనని పోతులూరి వీరబ్రహ్మాం చాటాడని వారు తెలిపారు. శూద్ర వర్గాలను విద్యకు దూరం చేసి వివక్షకు గురి చేశారని నాడు వీరబ్రహ్మాం నిలదీయగా, వీరబ్రహ్మానికి నేటి వారసులైన బీసీలు తమ సమన్యాయ హక్కైన రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తున్నారన్నారు. బీసీ ఉద్యమ పతాకగా పోతులూరి వీరబ్రహ్మాం నిలిచి ఉంటాడని, అయన మహిమలు గలవాడిగా, అవతార పురుషుడిగా మార్చడం వెనక ఉన్న మనువాదుల కుట్రలను బీసీ బిడ్డలు గుర్తించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కందుకూరి శ్రీనివాసచార్యులు, మానవ వికాస వేదిక నాయకుల పురంశెట్టి శ్రీధర్, సామాజిక ఉద్యమకారులు కామిల్ల జయరావు, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు. మోతె రామదాసు, అన్నం రమేష్, షబ్బీర్ పాషా, గుండోజు రమేష్, దొంతుల సత్యనారాయణ, రంగు వెంకటేష్, తాడూరి పోషన్న, పెద్దపల్లి కోటిలింగం, బుస్సా యాదగిరి, పాటి రాజు, రవూఫ్, కైలాసం, రాజేశం గౌడ్, కొండ రవి గౌడ్, శ్యాంసుందర్, మధుసూద నాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల జీతాలను చెల్లించాలి సమస్యలను పరిష్కరించాలి




**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తమకు రావలసిన రెండు నెలల జీతాలను చెల్లించాలని , తమ పూర్తి అన్ని సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు డిమాండ్ చేశారు . మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ప్రధాన గేటు ముందు మంగళవారం ఉదయం చలిలో నిరసన తెలుపుతూ భైటాయించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు .పెద్ద ఎత్తున నినాదాలు చశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం తో పాటు మంచిర్యాల కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఆడ ,మగ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , నెల వారి వేతనాలు తమకు ఇయ్యకుంటే తమ కుటుంబాలతో ఆకలి బాధలతో ఎలా బ్రతికేదని, ప్రతి నెల 5 లోపు తమ బ్యాంకు ఖాతాల్లో వెతలను చెల్లించాలని డిమాండ్ చెశారు. వెతనాల నుంఛి కట్ చేసిన ఈపీఎఫ్, ఈఎస్ఐ లు వారి అకౌంట్లో జమ కావడం లేదన్నారు . 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల స్ధానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, గత కొన్ని సంవత్సరాల నుంఛి ఈ విషయం పై గత కమిషనర్ కు ,ప్రజా ప్రతినిదులకు, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నామని , ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సార్, జిల్లా కలెక్టర్ ల దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఇప్పటివరకు సమాధానం రానందున 60 సంవత్సరాలు పైబడిన వారు పని చేస్తున్న వారికి పిఎఫ్, ఈఎస్ఐ రికవరీ కావడం లేదని, దానివల్ల రేపు కార్మికునికి ఏదైనా ప్రమాదం జరిగితే పిఎఫ్, ఈఎస్ఐ నుంఛి ఇలాంటి బెనిఫిట్స్ పొందులేక పోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం, ఆవు నూరిగోపాల్ , మాడుగుల నవీన్, కోకిల శ్రీనివాస్, దాసరి సుమన్, మోకిన సత్తయ్య, చొప్పదండి రాజలింగు, రాయమల్లు, మాడుగుల మల్లేష్, కోకిల, సది కుంట రాయమల్లు, సిర్ర దుర్గమ్మ, ఆసం పెల్లి పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు .

**సమస్యలు పరిస్కరిస్తాం ..వేతనాలను చెల్లిస్తాం : కమీషనర్ హామీ**

సమస్యలు పరిస్కరిస్తామని, వేతనాలను చెల్లిస్తాం కమీషనర్ హామీ ఇచ్చారు .ఈ నెల 30 న ఒక నెల వేతనం, డిసెంబర్ 5 ఇంకో నెల వేతనం కార్మికుల ఖాతాల్లో వేస్తామని , అలాగే వారసత్వ ఉద్యోగాల విషయం లో సంబధిత ఉన్నత అధికారులకు లేఖ రాసి అక్కడి నుంచి వచ్చిన తర్వాత విధుల్లోకి తీసుకుంటామని హామే ఇచ్చారు . దాంతో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ధర్నాను విరమించి విధుల్లోకి హాజరు అయినట్లు తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం తెలిపారు .

**పేరుకు పోయి దర్శనం ఇచ్చిన చెత్త కుప్పలు:**

కాగా మంచిర్యాల పట్టణంలో ధర్నా, నిరసన ల కారణంగా మంగళవారం పేరుకు పోయిన చెత్త కుప్పలు దర్శనం ఇచ్చాయి .పట్టణం మహా నగరం గా అభివృద్ధి చెందుతున్నందున ప్రతి రోజు మార్కెట్ ,వాణిజ్య ప్రాంతాల తో పాటు ,పట్టణ కాలనీల్లో టన్నుల కొద్ది చెత్తను ప్రతి రోజు ఉదయం 4 నుంచి 7 లోపు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు తొలగించడం చేస్తుంటారు . నేడు వారి సమస్యల కోసం కార్యాలయం వద్దనే నిరసన కార్యక్రమాల్లో ఉండటం తో ఎక్కడ కూడా తీయని చెత్త కుప్పలు కన్పించాయి. అలాగే చెత్త ను తీసుకెళ్ళే వాహనాలు కూడా కార్యాలయం వద్ద ఉండి పొయాయి .

# క్రమశిక్షణ తో విద్యా అందించాలి... ఎస్ ఐ,. దుర్గం మహేందర్

**వాంకిడి , నవంబర్25( ప్రజా జ్యోతి):** వాంకిడి మడల కేంద్రంలోని ప్ర%ఖు%భుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై దుర్గం మహేందర్, డీఐఈఓ తుకారం హాజరయ్యారు. కొత్తగా చేరిన విద్యార్థులను స్వాగతిస్తూ కళాశాల ఇన్చార్జ ప్రిన్సిపాల్ చంద్రయ్య మాట్లాడుతూ... శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రమశిక్షణ, బాధ్యత, మానవీయ విలువలు ఉన్నవారే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని చెప్పారు. అధ్యాపకులను గురువులుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా చూడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు కళాశాల వేదికను ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని వారు సూచించారు. కళాశాల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని డి ఐఈ ఓ అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మద్యం, డ్రగ్స్కు దూరంగా ఉండి క్రమశిక్షణతో ముందుకు సాగాలని లక్ష్యసాధనే విద్యార్థి జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని సరికొత్త అవకాశాలను వినియోగించుకుని ప్రతిభను రుజువు చేసుకోవాలని ఎస్సై మహేందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, దుర్గం కిరణ్, శ్రీధర్ తిరుపతి అధ్యాపకులు, కళాశాల బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఎంపీకి ప్రోటోకాల్ లేకపోవడం పై మందమర్రి లో కాంగ్రెస్ ఆగ్రహం.

**మందమర్రి, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** మందమర్రి బి-1 ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలు అధికారులపై ఘాటుగా మండిపడ్డారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌లో చేర్చకపోవడం వెనుక దాగి ఉన్న రాజకీయ ఉద్దేశ్యం ఏంటో వెల్లడించాలని నాయకులు డిమాండ్ చేశారు.సొత్తుకు సుదర్శన్, పైడి మల్ల నర్సింగ్ మాట్లాడుతూ, కాళేశ్వరం పుష్కరాలు, మంచిర్యాల ప్రభుత్వ కార్యక్రమాలు, రామగుండం ఈఎస్ఐ పరిశీలన,ఎక్కడైనా ఎంపీని పక్కన పెట్టడం అవమానం మాత్రమే కాదు, ఇది స్పష్టమైన అధికార దుర్వినియోగం అని తీవ్రంగా విమర్శించారు.ఇందిరమ్మ చీరల పంపిణీలో కూడా ఎంపీ పేరును తీసేయడం దురుద్దేశపూర్వక చర్య అని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేస్తామని నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎర్ర రాజు, ఏడుకొల పవన్, ఇసాక్, రాజకుమార్, రాయబారం కిరణ్, చిప్పకుర్తి శశిధర్, జావేద్ ఖాన్, మూడోరపు శేఖర్, విజయ్, ఖలీల్, మహంతు రవి, మాసు సంతోష్, మాయా తిరుపతి, పొలు సంపత్, చోటు, సతీష్, యాసిన్, సుధాకర్, మల్లేష్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్త్రీలకు వైద్య పరీక్షలతో పాటు పూర్తి అవగాహన కలిగించాలి

✦ **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత**

**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** స్త్రీలకు వైద్య పరీక్షలతో పాటు పూర్తి అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత అన్నారు . ముఖ్యంగా అసంక్రమణ వ్యాధులు బిపి షుగర్ క్యాన్సర్లు మరియు రక్తహీనత స్త్రీలలో ఉన్న రుగ్మతలకు గుర్తించి చికిత్సలు అందించాలని ఆదేశించారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆరోగ్యం మహిళా కార్యక్రమంలో భాగంగా హమాలివాడ బస్తీ దౌఖానాను మంగళవారం సందర్శించి తగు సూచనలు,ఆదేశాలను జారీ చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈరోజు 45 మంది మహిళలకు ఆరోగ్య మహిళా శిబిరంలో పరీక్షలు చేయడం జరిగిందని , అదేవిధంగా ఇప్పటివరకు ఈ హమాలివాడ బస్తి దౌఖానాలో 7 వేల 547 మందికి స్త్రీలకు పరీక్షలను చేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ఆరోగ్యమైన క్లినికులలో వైద్యులు సమయపాలన పాటించాలని, ప్రతి స్త్రీ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు . బస్తీ దవాఖాన పరిధిలోని స్త్రీలతో సమన్వయము చేసుకుంటూ పరీక్షలు చేయాలని కోరారు ఈ సమీక్షలో డాక్టర్ రమ్య వైద్యాధికారి కూడా పాల్గొన్నారు.





## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుని కలిసిన టీపీసీసీ అధ్యక్షులు

**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హైదరాబాద్ లో ఎమ్మెల్యే నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా ఆయన మంచిర్యాల ఎమ్మెల్యే బాగోగులు తెలుసుకుని , శాలువాతో సత్కరించారు .

## ప్రమాదాలు జరుకకుండా డివైడర్‌ను నిర్మించాలి



**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల పట్టణం సూర్య నగర్ కాలనీవాసులు మరియు దుర్గామాత కమిటీ సభ్యులు మునిసిపల్ కమిషనర్ ను కలిసి మెమోరండం ఇచ్చారు . సూర్య నగర్ తిలక్ నగర్ మూల దగ్గర నుంచి రోడ్ నెంబర్ 6 వరకు డివైడర్ వేయడం జరిఫిందని , అలాగే రోడ్ నెంబర్ 6 నుంచి కట్టెకోత మిషన్ హమాలివాడా వరకు 60 ఫీట్ రోడ్డు ఉండి డివైడర్ లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయని , ప్రమాదాలు జరుగుతున్న కారణంగా దృష్టిలో ఉంచుకొని సూర్య నగర్ కాలనీవాసులు దుర్గామాత కమిటీ సభ్యులు , మూడో వార్డు కౌన్సిలర్ మజీద్ , పూదరి ప్రభాకర్ లు అందరు కలిసి మునిసిపల్ కమిషనర్ గారికి మెమోరండం ఇవ్వడం జరిగిందని తెలిపారు . ఈ విషయాన్ని సూర్యనగర్ కాలనీ వాసులు కూడా గమనించాలని కోరారు

## వాంకిడిలో మహిళలకు చీరాల పంపిణి

**వాంకిడి, నవంబర్25( ప్రజా జ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని పచాయతీ కార్యాలయంలో మంగళవారం. ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడిఓ జ్యోత్స్న పాటిల్, సింగల్ విండో చైర్మన్ జాబోరె పెంటు, దత్తాత్రేయ, గురుదత్త మహిళా సంఘాలకు చీరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడేందుకు వడ్డీ రహిత రుణాలు, సబ్సిడీతో పాటు ఉచిత పరికరాలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి శివకుమార్, భాగ్యలక్ష్మి, సంతోష్, వీఓలు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# సింగరేణిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్





**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నామని , ఏడాదికి 90 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్ సద్వినియోగం అవుతుందని, సుమారు 70 లక్షల రూపాయల వరకు ఆదా అవుతుందని ట్రయల్ రన్ విజయవంతం కావడంతో సింగరేణి వ్యాప్తంగా బీఈఎస్ఎస్ ల ఏర్పాటుకు సన్నద్ధం గా ఉన్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు .పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించనున్నారు. పునరుత్పాదక విద్యుత్తు పెంపుదల కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న విశేషమైన కృషిలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియాలో గల తన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ను ఇటీవల ఏర్పాటు చేసింది. ఇది ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్. దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే తన ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇవి సమర్థంగా పనిచేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ విధంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును తెలంగాణ ట్రాన్స్ కో గ్రిడ్ ద్వారా అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అయితే సింగరేణిలో డిమాండ్ లేని సమయాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్ ను గ్రిడ్కు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. ఇలా మిగిలిపోయిన సోలార్ విద్యుత్తును పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ద్వారా నిల్వ చేసి గరిష్ఠ విద్యుత్ వినియోగం ఉండే సమయంలో కంపెనీ అవసరాలకు వినియోగించడం జరుగుతుంది. సాంకేతికపరంగా బీఈఎస్ఎస్ అత్యాధునికమైన సోలార్ విద్యుత్తు నిల్వ మరియు పొదుపు వ్యవస్థగా పేర్కొనవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పెద్ద ఎత్తున సుమారు 250 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ఒక తొలి అడుగుగా భావించవచ్చు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారుగా వినియోగించబడని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీఈఎస్ఎస్ ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు లకు సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

# కార్మిక కోడ్ లు 40 కోట్ల అసంఘటిత కార్మికులకు చారిత్రాత్మక లాభం

- రాజకీయ ప్రయోజనాల కోసం కార్మికులను కొన్ని సంఘాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి
- ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్

**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక కోడ్ లను కార్మికులందరికీ అనుకూలంగా ఉండడంతో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, బిఎంఎస్ వాటిని పూర్తిగా స్వాగతిస్తున్నదని ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ తెలిపారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్ ) కార్పొరేట్ ఏరియా అధ్యక్షులు జి.వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పాల్గొని మాట్లాడారు. వలస పాలన కాలంలోని పాత చట్టాలను మార్పు చేసి, ఈ కోడ్ లను , ఈ చట్టాలను పూర్తిగా ఆధునిక, పారదర్శక, ఏకీకృత, కార్మిక-కేంద్రిత వ్యవస్థను తీసుకువస్తున్నాయన్నారు. 14 జాతీయ కార్మిక సంస్థల వేదిక" అయిన కన్సెంట్ ఈ సంస్కరణలను వికసిత భారత్- 2047 లక్ష్యానికి దారితీసే చారిత్రాత్మక అడుగుగా అభివర్ణిస్తోందని వివరించారు. అసంఘటిత, వలస, గిగ్, ప్లాట్‌ఫారమ్ మరియు అనధికార రంగాల దాదాపు 40 కోట్ల మంది కార్మికులు తొలిసారిగా చట్టబద్ధమైన, సామాజిక భద్రత, వ్యవస్థలోకి రావడం ఈ కోడల అత్యంత కీలకమైన ప్రయోజనమని వివరించారు. ఈఎస్ఐసి తరహా ఆరోగ్య సేవలు, పింఛన్ లింక్ ప్రయోజనాలు, ప్రసూతి రక్షణ, వికలాంగుల సహాయం, సంక్షేమ పథకాల పోర్టబిలిటీ వంటి సేవలు ఇప్పుడు అందుబాటులోకి రానున్నాయన్నారు .ప్రతి కార్మికుడికి ఫార్మల్ అపాయింట్మెంట్ లెటర్ తప్పనిసరి కావడం, అలాగే జాతీయ కనీస వేతనం కంటే తక్కువ వేతనం దేశంలో



ఎక్కడ అమలు చేయకూడదనే నిబంధన వల్ల అనౌపచారిక ఒప్పందాలు, అన్యాయ కత్తిరింపులు, సేవా రికార్డు లేమి వంటి దోపిడీలు తగ్గిపోతాయని, డిజిటల్ వేతన వ్యవస్థలు పారదర్శకత , బాధ్యతను పెంచుతాయని అన్నారు .కార్మిక భద్రత, వ్యావసాయిక ఆరోగ్యం, భద్రత కమిటీలు, సాంకేతికత ఆధారిత తనిఖీలు, మహిళల కార్మికుల భద్రత వంటి అంశాలపై కోడ్ లను తీసుకొచ్చిన మెరుగుదలలు అంతర్జాతీయ ప్రమాణాలకు తగినవన్నారు.ఈ కోడ్ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్య సంస్థలు, కార్మిక సంఘాలు, నిపుణులతో జరిగిన విస్తృత సంప్రదింపుల ఫలితమని, కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే సంఘాలు కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నందుకు విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

# కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ ల నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి



**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ ల నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ఐఎన్టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను చట్టబద్రత లేని నాలుగు కోడ్స్‌గా కుదించిన నిర్ణయాన్ని ఖండిస్తూ జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనల్లో, ఐఎన్టీయూసీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తీవ్ర ఆందోళనలతో నిరసన వ్యక్తం చేశారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనప్రసాద్, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ల ఆదేశాల మేరకు, ఐఎన్టీయూసీ మైన్ ఇన్‌చార్జ్ కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ సభ్యులు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ నిరసనల్లో పాల్గొన్నారు. దేశీయ పారిశ్రామిక రంగాన్ని దేశ%-%విదేశీ పెట్టుబడిదారులకు ధారాధత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు గనుల్లో, కార్యాలల్లో కార్మికులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గని యాజమాన్యాలకు మెమోరాండాలు సమర్పించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్స్ పత్రాలను దహనం చేయడం ద్వారా తీవ్ర నిరసన తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియ లోని వివిధ గనులలు, కార్యాలయాల ప్రకారం ఎస్ ఆర్ పి ఓపెన్ కాస్ట్ లో సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, ఏరియ వర్క్ షాప్ లో కేంద్ర ఉపాధ్యక్షులు కలవేని శ్యామ్, ఆ కే -5 గనిలో కేంద్ర ఉపాధ్యక్షులు గరిగ స్వామి, ఎస్ ఆర్ పి -3 లో కేంద్ర ఉపాధ్యక్షులు పి.తిరుపతి రాజు, ఆర్ కే -7 లో కేంద్ర ఉపాధ్యక్షులు పేరం రమేష్, ఇందారం గని, ఓపెన్ కాస్ట్ లో జనరల్ సెక్రటరీ ఏనుగు రవీందర్ రెడ్డి, ఎస్ ఆర్ పి 1 లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ ల్యాగల శ్రీనివాస్, ఆర్ కే న్యూ టెక్ లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఐరెడ్డి తిరుపతిరెడ్డి ల నాయకత్వం లో కార్మిక శ్రేణులు పాల్గొన్నారు .

# ఆర్కే న్యూటెక్ గనిలో నాలుగు కోడ్ లను వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే న్యూటెక్ గనిలో మంగళవారం అన్ని కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన జేపీసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు కోడ్ లను తీసుకొచ్చిన సందర్భంగా వాటిని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి బ్రాంచ్ నాయకులు అక్కపాక సంపత్, ఫిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, మద్రి సందీప్ కుమార్. ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు తిరుపతి రెడ్డి, సిరిగిరి తిరుపతి, హనుమంతు, సిఐటియు బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, ఫిట్ కార్యదర్శి పెరుక సదానందం, టీబీజీకేఎస్ బ్రాంచ్ నాయకులు వెంగళ కుమారస్వామి, ఫిట్ కార్యదర్శి జయపాల్ రెడ్డి, లాల ఇతర నాయకులు కార్మికులు పాల్గొన్నారు . కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు . కార్మిక



వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోన్నట్లయితే భవిష్యత్తులో ఢిల్లీలో వ్యవసాయ కార్మికులు చేసినటువంటి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని సింగరేణిలో కూడా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెనుకాడేది లేదని వివిధ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హెచ్చరించారు .

# గ్రామ పంచాయతీ రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం: కలెక్టర్‌కు భాజపా ఫిర్యాదు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 25 ప్రజా జ్యోతి :** గ్రామ పంచాయతీ రిజర్వేషన్లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ %ఒ% జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రేను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. నేతలు మాట్లాడుతూ, “జిల్లాలోని మొత్తం 335 సర్పంచ్ స్థానాల్లో బీసీలకు కేవలం 20 స్థానాలు మాత్రమే కేటాయించారు. బెజ్జూర్ మండలంలో ఒక్క సర్పంచ్ స్థానమూ బీసీలకు ఇవ్వలేదు. కాగజ్‌నగర్ డివిజన్‌లో 11.11%, ఆసిఫాబాద్ డివిజన్‌లో కేవలం 7.21% సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించారు” అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన తాజా జీఓ, అలాగే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం బీసీలకు ఇవ్వాల్సిన 23 శాతం రిజర్వ్? కూడా అమలు కాలేదని పేర్కొన్నారు. “కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% స్థానిక సంస్థల కోటా బీసీలకు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో కేవలం 9% సర్పంచ్ సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించడం న్యాయసమ్మతం కాదు” అన్నారు. వెంటనే రిజర్వేషన్లలో జరిగిన తప్పులను సరిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున్ యాదవ్, జిల్లా కోశాధికారి కొలిపాక కిరణ్, అరుణ్ లోయ, అనిల్, గాజుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సమతా సైనిక్ దళ్ 98వ ఆవిర్భావ దినోత్సవం

**వాంకిడి,నవంబర్ 25( ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బుధవారం 98వ సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 1927 నవంబర్ 25 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజ రక్షణ నిమితం ఎస్ ఎస్ డి నీ స్థాపించారని, సంస్థ స్థాపించి 98 సంవత్సరాలు పూర్తి అయ్యాయని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు అన్నారు. అణగారిన కులాలకు అండగా నిలవడానికి యువకులతో కుల వ్యవస్థ నిర్మూలన పూర్తి సమయాన్ని కేటాయించిన విధంగా ఈ సమతా సైనిక్ దళ్ ఎంతో ఉన్నతమైన ఆశయంతో దీని స్థాపించినట్లు వారి పేరు కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు తిరుపతి, మనోజ్, అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# 30న మంచిర్యాల జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక.



**మందమర్రి, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ గోల్డ్ కప్‌లో పాల్గొనే మంచిర్యాల జిల్లా జట్టును ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలో ఎంపిక చేయనున్నట్టు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపికలో 23 ఏళ్లు పైబడిన నలుగురు, 16-23 ఏళ్ల మధ్య 12 మంది క్రీడాకారులను తీసుకోనున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి నైపుణ్యం గల క్రీడాకారులు ఎంపిక కేంద్రానికి హాజరుకావాలని కోరారు. కోచ్‌లు జాడి శేఖర్, అల్లం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ



**ఆసిఫాబాద్ టౌన్ 25'ప్రజా జ్యోతి:** డీఆర్డీఓ ఆధ్వర్యంలో వడ్డేపల్లి గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్డీఓ దత్తారావు, పీఏసీసీ చైర్మన్ అలీ బిన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. హరీష్ బాబు మాట్లాడుతూ, “స్వయం సహాయక సంఘాల మహిళలు ఇవాళ దేశానికే కాక ప్రపంచానికి తలమానికంగా నిలుస్తున్నారు. 98 శాతం లోన్ రికవరీ రేటుతో మహిళలు అప్రతిహతంగా ముందుకు సాగుతున్నారు” అని ప్రశంసించారు. తమ కాళ్లపై తామే నిలబడి, కుటుంబ పోషణతో పాటు చిన్న వ్యాపారాలు చేసుకుంటూ స్వయం సమృద్ధి దిశగా మహిళలు మరింత ముందుకు సాగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# షిరిడీలో 'బాయిజమ్మ' వారి సాయి భోజన్

- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ
- 6వ వార్షికోత్సవం సందర్భంగా షిరిడి ఖండోబా దేవాలయం వద్ద కార్యక్రమం
- బెల్లంపల్లి నుండి తరలివెళ్లిన 118 మంది ట్రస్ట్ సభ్యులు, సేవకులు




**బెల్లంపల్లి నవంబర్ 25 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం షిరిడీలోని కండోభ దేవాలయంలో ట్రస్ట్ మరియు దాతల సహకారంతో షిరిడిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ మహా కార్యక్రమం కోసం ట్రస్ట్ తరఫున సభ్యులు, సేవకులు 118 మంది రెండు రోజుల ముందుగానే షిరిడి కి తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఏటా తాము నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా షిరిడి కి వెళ్లి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టామని చెప్పారు. షిరిడీలో వచ్చిన వందలాది మంది భక్తులకు మరియు ఆలయ నిర్వాహకులకు అన్నదానం నిర్వహించామని వివరించారు. ఈ సందర్భంగా వారు అన్నదానాన్ని స్వీకరించి భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు.సనాతన ధర్మంలో భాగంగా సేవ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ సనాతన ధర్మంలో భాగంగా ప్రతి సంవత్సరం షిరిడిలో అన్నదాన సేవ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగుతోందని వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ట్రస్ట్ కార్యక్రమంలో భాగంగా నిత్యం పేద ప్రజలకు, విద్యార్థులకు, భక్తులకు, మారుమూల దళిత, గిరిజన, బలహీన, వెనుకబడిన తరగతుల వారికి అన్నదానం, చలికాలంలో దుప్పట్ల పంపిణీ వంటి సహాయ, సహకార కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు పేర్కొన్నారు.చాలా గొప్ప కార్యక్రమం షిరిడీలో కండోభ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం చాలా గొప్ప కార్యక్రమం అని షిరిడి కండోభ దేవాలయ నిర్వాహకులు మరియు దుబల్ అభిమన్యు ఖండు అన్నారు. బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వారు ఈరోజు ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టడం గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారిని అభినందించారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రివిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ , ట్రస్ట్ సభ్యులు నల్ల శ్రీనివాస్ , దుర్గం మారుతి సేవకులు, శ్రీనివాస్, దీపక్, ప్రశాంత్ ,నాగేష్, షిరిడి కండోభ దేవాలయ నిర్వాహకులు ఆదర్శ్, చౌహాన్, ప్రకాష్ కోప్రా, సందీప్ మనోహర్ నగిరి, శ్రీ అజయ్ మనోహర్ నగిరే, దీపక్ మనోహర్ నగరి, అమూల్ కండోభ , నీలేష్ కోతే లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# ఆసిఫాబాద్ లో రెండు అక్రమ కట్టడాలను టాస్క్ ఫోర్స్ సీజ్



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 25 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం రెండు అక్రమ కట్టడాలను జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. గత ఏడాది టీఆర్ నగరంలో నాలా ఆక్రమణను గుర్తించిన రెవెన్యూ అధికారులు సదరు వ్యక్తులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారు స్పందించకపోవడంతో, పోలీసుల బందోబస్తులో జేసీబీ సాయంతో ఆక్రమణను తొలగించారు.అదే సమయంలో బీడీపీపీ ప్రభుత్వ భూముల్లో కూడా ఎలాంటి అనుమతులు లేకుండా మరో ఇద్దరు వ్యక్తులు రెండు అంతస్తుల భవనాలను నిర్మించారని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు గుర్తించారు. వారికి పలుమార్లు నిర్మాణాన్ని నిలిపివేయాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, ఆదేశాలను పట్టించుకోకపోవడంతో టాస్క్ ఫోర్స్ చివరకు కార్యాచరణకు దిగింది. ఆర్డీవో లోకేశ్వర్రావు ముందుగానే ఇచ్చిన హెచ్చరిక ప్రకారం, "ఇచ్చిన గడువులో నిర్మాణాలను తొలగించకపోతే, అధికారులు స్వయంగా చర్యలు తీసుకుంటారు" అని తెలిపారు.

# సీనియర్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి, పీఆర్సి వెంటనే ప్రకటించాలి: టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్రపాణి.



**తాండూరు నవంబర్ 25( ప్రజాజ్యోతి):** 2010 కన్నా ముందు సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, పీఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్స్ రిలీజ్ చేయాలని, క్లాస్ కి ఒక టీచర్ని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని,సిపిఎస్ విధానం రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్రపాణి మాట్లాడుతూ , అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం అందించాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నెల మొదటి రోజున జీతాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం వర్తింపజేస్తూ బేసిక్ పే ఇవ్వాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రవికుమార్, సంపత్ మండల బాధ్యులు జిల్లా కార్యదర్శి దేవదాస్, సురేష్, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్ రణరంగం,బీసీల ఆగ్రహ జ్వాలల్లో ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం.

**మందమర్రి, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్లపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా మందమర్రి బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్ మాట్లాడుతూ,బీసీలకు 42% రిజర్వేషన్ హామీని ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమని, జీ.ఓ 46ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్, రామసాని శేఖర్, వేణుగోపాలరావు, గట్ల సారంగపాణి, దేవులపల్లి ప్రభాకర్, పారుపల్లి శివరామకృష్ణ, సాగర్, ఏదులాపురం రాజు, మద్ది వేణుగోపాల్, జమాల్పురి నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, మాదగొని శంకర్, పోలు కుమారస్వామి, చింతల రమేష్, మహేందర్, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది




**మంచిర్యాల ,25,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించి ఎన్నికల్లో బీసీల ఓట్లతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ బీసీలను నమ్మించి మోసిందని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు అన్నారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్ర స్థాయిలో ఖండించి వ్యతిరేకించారు . వారు మాట్లాడుతూ, వందలసార్లు చట్టబద్ధంగా 42 శాతం బి సి రిజర్వేషన్లను కల్పిస్తామని ఆ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం కూడా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణిచివేసేందుకు ప్రభుత్వం జీవో 46 ను తీసుకువచ్చిందన్నారు . బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . బిసి రిజర్వేషన్లకు సంబంధించిన కేసు హైకోర్టు లో విచారణలో ఉండగానే 22 శాతం బి సి రిజర్వేషన్ల లో ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం బీసీ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు . స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి అగ్రవర్ణాల వారికే ప్రాముఖ్యం ఇచ్చే కుట్రలో భాగమే ప్రభుత్వం 46 జీవో తీసుకువచ్చిందని, కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం 42 శాతం బి సి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జిల్లా పద్మశాలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని బీసీ సంఘాలతో పెద్ద ఎత్తున శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని సమావేశంలో నాయకులు అన్నారు .ఈ సమావేశంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య , నాయకులు జంజిరాల నారాయణ, ఏ రాజేశం, డి లక్ష్మీనారాయణ, పి శ్రీనివాస్, అశోక్ వేముల, రాందాస్ , సిహెచ్ రామస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ అప్పగింత

**వాంకిడి,నవంబర్ 25(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండలం సరండీ గ్రామానికి చెందిన రోహిత్ పోకో ఎస్ టు మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియాలో పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడి కి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సి ఇ ఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. మరియు ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ అభినందించినారు.

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రహిత రుణాల పంపిణీ

**జైపూర్: నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో




స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్డీవో శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. స్వయం సహాయక సంఘాలకు వడ్డీరహిత రుణాలు అందించడం ద్వారా చిన్నతరహా వ్యాపారాలు, ఆదాయ మార్గాలు పెరుగుతాయి. రుణాలను సద్వినియోగం చేసుకుని ప్రతి సంఘం ఆర్థికంగా ముందుకు సాగుతుందని తెలిపారు.అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ రహిత రుణాల చెక్కులను అందజేశారు.మండలాల వారీగా మంజూరైన రుణాలు:భీమారం 226 సంఘాలకు 0.14 కోట్లు చెన్నూర్: 432 సంఘాలకు 0.29 కోట్లు,జైపూర్ 644 సంఘాలకు 0.61 కోట్లు,కోటపల్లి 419 సంఘాలకు 0.28 కోట్లు,మందమర్రి 250 సంఘాలకు 0.20 కోట్లు మొత్తంగా చెన్నూరు నియోజకవర్గంలోని 1,971 సంఘాలకు 1,53,73,003 పంపిణీ అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు,ఎంపీడీవోలు,ఏపీఎంలు,సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్యు 20వ జిల్లా మహాసభలకు పిలుపు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 25 ప్రజా జ్యోతి:** ఈ నెల 28న జరగనున్న పిడిఎస్యు కొమురంభీం జిల్లా 20వ మహాసభల విజయవంతం కోసం జనకాపూర్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో



పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడారు. నూతన విద్యా విధానం 2020 ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను కాషాయీకరిస్తోందని, సిలబస్ నుండి భగత్ సింగ్, అల్లూరి, అంబేద్కర్ వంటి నాయకుల చరిత్రలను తొలగించడం ఆందోళనకరమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. విద్యారంగ సమస్యలపై చేపట్టిన ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణను మహాసభలో నిర్ణయిస్తామని తెలిపారు. నవంబర్ 28న మాలి సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగే మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం కోటేశ్వర్, అయ్యూబ్ ఖాన్, షేక్ సమీర్, మల్లేష్, ఆకాష్, వెంకటేష్, గణేష్‌లుపాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘం సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన తహసిల్దార్

**సిర్పూర్(టి) నవంబర్ 25,ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో డౌనాల్ ఏరియా ప్రాంతంలో స్వయం సహాయక సంఘం సభ్యులకు ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న తాహసిల్దార్ రహీమ్ ఉద్దీన్, ఎంపీడీఓసత్యనారాయణ, ఎంపిఓ వినోద్,ఏపీఎం మహేష్ సీసీలు రాజు,,నాగరాణి, వి ఏ ఓ పద్మ,లతో కలిసి ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు. అనంతరం తాహసిల్దార్ రహీము ద్దీన్,ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూ! ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్న కానుక గా ప్రతి మహిళా సంఘం సభ్యుల కు అందజేస్తుందని అన్నారు. మహిళా సంఘం సభ్యులు ప్రతి కార్యక్రమంలో ఈ చీరలను వేసుకొని హాజరుకావాలని అన్నారు. ఈ చీర మీ ఉద్యోగ డ్రెస్ కోడ్ గా పరిగణించ బడుతుందని అన్నారు.ఈ యూనిఫామ్



చీరల ను అందరికీ ఒకే కలర్ తో ఒకే విధంగా ఉన్నాయని అన్నారు గ్రూప్ సంఘంలో లేని మహిళల ను కూడా గ్రూపులో చేర్చుకోవా లని లేదా నూతన గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. 98 శాతం లోను రికవరీ రేటుతో అప్రతిహతంగా దూసుకుపోతు న్నారని తెలిపారు. మహిళలు తమ కాళ్ళ మీద నిలబడి కుటుంబ పోషణతో పాటు వ్యాపారాలు చేసుకుని స్వయం సమృద్ధి దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలు మరింత ప్రగతిని సాధించాలి.

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట,నవంబర్ 25(ప్రజా జ్యోతి) :** మహిళ స్వయం సహాయక సంఘాలు మరింత ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్దిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ




ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని

# కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్‌లపై ఐఎన్టీయూసీ ఆందోళన మందమర్రి కే.కే -5 గనిలో నిరసన.

**మందమర్రి, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ మంగళవారం మందమర్రి కే.కే%-%5 గని వద్ద ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు భారీగా నిరసన తెలిపారు. ర్యాలీగా వెళ్లి స్థానిక ఇన్‌చార్జి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ,పూర్వం కార్మికులకు రక్షణగా ఉన్న 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి, ఎనిమిది గంటల పని హక్కు, గ్రాచ్యుటీ, బోనస్, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ వంటి హక్కులను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. కొత్త కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మిక శ్రమదోపిడీ పెరిగి కార్మిక సంఘాలు నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందన్నారు.1971లో ఇందిరాగాంధీ బ్యాంకులు, బొగ్గుగనులు జాతీయం చేసి ఉద్యోగాలను సృష్టించగా, ప్రస్తుత మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్‌లకు అప్పగించే ప్రయత్నంలో భాగంగా ఈ కోడ్‌లు తీసుకువచ్చిందని నరేందర్ తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ భద్రత కూడా ప్రమాదంలో



పడుతుందని హెచ్చరించారు. కార్మిక వర్గమంతా ఐక్యంగా మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి బిక్షపతి, కే.కే%-%5 అసిస్టెంట్ పిట్ సెక్రటరీ హనుమాండ్ల రాజేంద్ర ప్రసాద్, నాయకులు కృష్ణమోహన్, పెద్దపల్లి రాజం, కలమండ స్వామి, రాజ్ కమల్, కల్పనా, రాజ్ కుమార్, సంపత్ నాగరాజు, జనార్ధన్, రాజేందర్, శ్రీనివాస్, ప్రనిష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళను అక్రమ రవాణా చేసిన కేసులో ఒక నిందితుడికి పది సంవత్సరాలు జైలు శిక్ష

**ప్రజా జ్యోతి ప్రతినిధి:సిర్పూర్ (టి) నవంబర్ 25:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని తిర్యాని పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళను అక్రమ రవాణా చేసిన కేసులో నలుగురు నిందితులలో ఒకరికి పది సంవత్సరాలు జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా, ముగ్గురికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ ఎస్సీ,ఎస్టీ కోర్టు ఆదిలా బాద్ ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్ తీర్పు వెలువ రించినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. తేదీ :01/07/2019 న తిర్యాని పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళను ముగ్గురు వ్యక్తులు దఏ1, గౌరు బాయి ఏ 2, వెంకటి ఏ 3, హరి దాస్ (కానిస్టేబుల్) పని ఇస్తామని మాయ మాటలు చెప్పి మధ్యప్రదేశ్ లోని ఏ4, లాలాగిరి గోస్వామి అనే వ్యక్తి వద్దకు తీసుకువెళ్లి బాధితురాలిని 1,30,000 రూపాయలకు అమ్మి వేశారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు తిర్యాని పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఏ.అశోక్ కేసు నమోదు చేశారు. లాలా గిరి గోస్వామి బాధితురాలని పలు మార్లు అత్యాచారం చేసి తన వ్యవసాయ పొలంలో పనులు చేయించుకుంటూ ఉండగా, ఎవరూ లేని సమయంలో 25/07/2019 బాధితురాలు తిరిగి తన ఇంటికి వచ్చింది. ఈ కేసు విచారణను డిఎస్పి




ఏ.సత్యనారాయణ చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ ఈశ్వర్ సింగ్ సాక్షులను హాజరుపరిచారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం రమణారెడ్డి సాక్షులను విచారించి నేరాన్ని ధ్రువీకరించారు. విచారణ లో నేరం రుజువు కావడంతో ఎస్సీ అండ్ ఎస్టీ ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్, ఏ1, ఏ 2, ఏ 3 నిందితులకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఐదువేల రూపాయల జరిమానా, ఏ4 లాలాగ్రి గోస్వామికి 10 సంవత్సరాల జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానా విధిం చారు. బాధితురాలికి న్యాయం జరిగేలా కృషిచేసిన ఇన్వెస్టిగేషన్ అధికారులను కోర్టు లైజనింగ్ అధికారులను జిల్లా ఎస్పీ నితిక పంత్ అభినందించారు.

# మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**లక్ష్మణ చాంద, నవంబర్25 (ప్రజా జ్యోతి):** మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తో పాటు డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు, డ్వాక్రా గ్రూపులో ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రుణ సౌకర్యం కూడా ఏర్పాటు చేసిందన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు చీరలు అందుకున్న మహిళలు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓడ్నాల రాజేశ్వర్, మాజీ ఎంపీపీ కొంద్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ, ఆత్మ డైరెక్టర్లు కిరణ్ ఠాకూర్, సమ్మెట రవి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, వినేష్, గంగయ్య, సిరిపురం నాగేష్, రవి, దినేష్, సిరాజుద్దీన్, అజ్గర్, సీసీలు, ఐకెపి ఎపిఎం నారాయణరెడ్డి, ఐకెపి సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇల్లు అందించడం కేంద్ర లక్ష్యం : ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 22 ప్రజా జ్యోతి:** పీఎం జన్మన్ కింద వెనుకబడిన గిరిజనుల కోసం లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ పాల్గొన్నారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ, ప్రతి పేద గిరిజనుడికి ఇల్లు అందించడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం, ప్రస్తుత విడతలో మంజూరు కానివారికి భవిష్యత్తులో ఇళ్లు అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో కేంద్ర నిధులతో మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు చేసి, అన్ని సేవలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే 2,169 ఇళ్లు మంజూరైనట్లు, ముఖ్యంగా ఆసిఫాబాద్, తిర్యానీ మండలాల్లో అధికంగా మంజూరైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మీ మిగిలిన ప్రతిపాదనలను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు




# హెచ్.పీ గ్యాస్ సిలిండర్లా కొరత

**కొమురం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 25 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలంలో గత వారం రోజుల నుండి హెచ్.పీ గ్యాస్ సిలిండర్ల కొరతతో వినియోగదారుల ఇబ్బందులు సంబంధిత డీలర్ వ్యవహార శైలిపై మండిపడ్డ గ్రామీణ వినియోగదారులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం వెంటనే డీలర్ పై చర్యలు చేపడుతూ గ్యాస్ వినియోగదారులకు సరైన సమయంలో సిలిండర్ అందించే విధంగా చూడాలని కోరిన స్థానికులు




# లుంబిని నగర్ లో పొదుపు గ్రూపు నుండి తమను తొలగించారంటూ మహిళల ఆవేదన....




**చింతలమానేపల్లి::నవంబర్ 25,(ప్రజాజ్యోతి),ప్రతినిధి :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా లుంబిని నగర్ గ్రామము సమ్మక్క గ్రూపు సభ్యులు మీడియాను ఆశ్రయించి సభ్యులు, చిన్నక్క, విమల, అంకుబై, పార్వతి మాట్లాడుతూ మేము గత 2012నుండి అమ్మక్క గ్రూపులో పొదుపు తప్పకుండ ప్రతినెల 100రూపాయలు చొప్పున దాదాపు 4సంవత్సరాలనుండి కట్టినాము. 200రూపాయలు తో 9 నెలలు పొదుపు కట్టుకుంటా ఉన్నాం. నిష్కారణంగా మమ్మల్ని గ్రూపునుండి తొలగించారు. మా పొదుపు డబ్బులు అడిగితె ఇవ్వడం లేదని తీర్మానం కాపీ, స్టేట్ మెంట్ ఇవ్వడం లేదని ఈ విషయం అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. మాకు పొదుపు కట్టిన డబ్బులు ఇవ్వాలని గ్రూప్ సభ్యులపై ఆరోపణలు చేశారు. దీనిపై సభ్యురాలు స్పందించడం లేదు.గ్రూపు సభ్యులను చరవాణి ద్వారా వివరణ కోరే ప్రయత్నం చేసిన స్పందిచడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బాధితులకు పొదుపు డబ్బులు ఇవ్వాలని, తీర్మానం కాపీ, స్టేట్ మెంట్ ఇప్పించాలని మీడియా తరఫున విజ్ఞప్తి.

# సూర్యనారాయణ సేవలు ఆదర్శప్రాయం - జిఎం రాధాకృష్ణ.

**మందమర్రి, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాను జి.ఎం ఈ అండ్ ఎం ఓపెన్ క్యాస్ట్ ప్రాజెక్ట్స్ సూర్యనారాయణ రాజు మంగళవారం సందర్శించారు. ఏరియా జి.ఎం ఎన్.రాధాకృష్ణ సూర్యనారాయణ రాజుకు మొక్కను అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు సింగరేణికి సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి ఈనెల పదవీ విరమణ పొందబోతున్న సూర్యనారాయణ సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి అనివార్యం అని పదవి విరమణ అనంతరం సూర్యనారాయణ రాజు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం లలితేంద్రప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ, డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, డీ.జీ ఎం ఎఫ్ అండ్ ఏ.ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఐ.ఈ.డి ఎస్.ఇ కిరణ్ కుమార్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రిజర్వేషన్ లలోబీసీలకుతీరనిఅన్యాయం

**రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే స్మరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే కు వినతి పత్రం సమర్పించిన**

**భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**



**సిర్పూర్ (టి) నవంబర్ 25, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో గ్రామపంచాయతీ రిజర్వేషన్ లలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం రిజర్వేషన్ జీవోను సవరిం చాలని జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే కు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 335 సర్పంచ్ స్థానాలకు గాను కేవలం 20 స్థానాలను మాత్రమే బీసీలకు కేటాయించారని తెలి పారు. బెజ్జూర్ మండలంలో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీలకు కేటాయించలేదని అన్నారు.కాగ జ్నగర్ డివిజన్లో కేవలం 11.11% సర్పంచ్ సీట్లు బీసీలకు కేటాయిం చారని, ఆసిఫాబాద్ డివిజన్లో కేవలం 7.21 % కేటాయించారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీఓ మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం బీసీలకు ఇవ్వాల్సి న 23 శాతం రిజర్వేషన్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేశారని, దీనిని సరిదిద్దాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్లో భాగంగా 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, గ్రామ పంచాయతీ ఎన్నికలు ముందుకొస్తున్న తరుణంలో సర్పంచ్ స్థానాలకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మొత్తం మీద కేవలం 9 శాతం సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించారని అన్నా రు.వెంటనే ఈ బీసీ రిజర్వేషన్లలో జరిగిన తప్పిదాలను సరిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లి కార్జున్ యాదవ్, జిల్లా కోశాధికారి కొలిపాక కిరణ్, అరుణ్ లోయ, అనిల్,గాజుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మోగిన పంచాయితీ ఎన్నికల నగారా

**అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ ఉత్కంఠకు తెరదించిన ఎన్ని కల కమిషన్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 25, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ఎట్టకేల కు పంచాయతీ ఎన్నికల నగా రా మోగింది. మంగళవారం సా యంత్రం ఎన్నికల కమిషన్ పం చాయతీ ఎన్నికలకు నోటిఫికే షన్ జారీ చేసింది. గత కొంతకా లంగా ఎదురుచూస్తున్న పంచా యతీ ఎన్నికలకు నగారా ఒక్క సారిగా మోగడంతో రాజకీయ నాయకుల్లో అలజడి మొదలైం ది. ఇప్పుడా... అప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణంలో అకస్మాత్తుగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షె డ్యూల్ను ప్రకటిస్తూ నోటిఫికేష న్ జారీ చేసింది. ఈ నోటిఫికేష న్ ప్రకారం తెలంగాణ రాష్ట్రం లో మూడు విడుతలుగా గ్రా మపంచాయతీ ఎన్నికలు నిర్వ హించనున్నారు. డిసెంబర్ 11 న మొదటి విడత, 14న రెండ వ విడత 17న మూడో విడత ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 27 నుంచి నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. మొ దటి విడతకు ఈనెల 27 నుం చి నామినేషన్ల స్వీకరణ కొన సాగనుంది. రెండవ విడతకు నవంబర్ 30 నుంచి, మూడో విడతకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరిస్తారని తె లంగాణ రాష్ట్ర ఎన్నికల కమి షన్ పేర్కొంది. గతంలో ఓమా రు ఎన్నికల షెడ్యూల్ విడుద లైనప్పటికీ కోర్టు ఉత్తర్వుల ప్ర కారం ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ అకస్మాత్తుగా రద్దు చేసింది. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెం చాలని ఒకవైపు డిమాండ్ కొన సాగుతుండగా ఈ రిజర్వేషన్ల కోసం కోర్టులో పంచాయతీ తెగకపోయినప్పటికీ పాత పద్ధ తితోనే ఎన్నికల కు వెళ్లాలని కోర్టు తీర్పునివ్వడంతో ఇక ఎ న్నికల కమిషన్ ఎన్నికలకు సి ద్ధమైంది. పాత పద్ధతిలోనే ఎ న్నికలు నిర్వహించేందుకు షె డ్యూల్ ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం నేటి నుంచి ఎన్నికల కోడ్ కూడా అ మల్లోకి వచ్చింది. వివిధ పార్టీ ల నాయకులు, రాజకీయ నా యకులు, ప్రజలు ఈ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న తరు ణంలో ఎట్టకేలకు ఎన్నికల క మిషన్ ఉత్కంఠకు తెరదించిం ది. నోటిఫికేషన్ విడుదల చే యడంతో ఒక్కసారిగా నాయ కులు ఊపిరి పీల్చుకున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ఇంకా కోర్టు లోనే ఉన్నప్పటికీ ఎన్నికల క మిషన్ మాత్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయిన ప్ప టికీ బీసీ సంఘాల నేతలు త మకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజ ర్వేషన్లు ఇవ్వాల్సిందేనని పట్టు బడుతూ ఆందోళనలు కొనసా గిస్తున్నారు. ఇక ఎలక్షన్ కమి షన్ నోటిఫికేషన్ విడుదల చే యడం వల్ల బీసీ సంఘాల నేతలు ఏమి చేయలేక మౌ నంగా ఉండి పోవాల్సిన పరి స్థితి వచ్చింది. అయితే గతం లో ఇద్దరు కంటే ఎక్కువ పిల్ల లు ఉండరాదు అని నిబంధ నను ఈసారి తొలగించింది. అయితే ఈసారి ఆ ని బంధనను ఎత్తివేయడం వల్ల సర్పంచ్ పదవులకు అనేక మంది పోటీ పడేందుకు సిద్ద మవుతున్నారు. అధిక శాతం ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వ హించాలని అనేక గ్రామాలు నిశ్చయించుకున్నట్లు తెలు స్తోంది. సర్పంచ్ తో పాటు వి విధ వార్డ్ మెంబర్లను కూడా ఎ న్నికలు జరగనున్నాయి. అ యితే ఏకగ్రీవంగా ఎన్నుకు నేం దుకు అనేక గ్రామాలు సిద్దమ వు తున్నాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రతిసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నజరానాలు ప్రకటిస్తున్నాయి. అయితే ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో అంతగా డ బ్బు లేకున్న ప్పటికీ ఇద్దరు పిల్లలు నిబంధనను ప్రభుత్వం ఎ త్తివేసింది. ముగ్గురు ఆపై పిల్లలు ఉన్నా కూడా ఎన్నికల రంగంలోకి దిగడంతో ఈసారి అంతగా డబ్బు వెచ్చించే అవ కాశాలు కనిపించడం లేదు. గ్రా మాల్లో పట్టున్న నాయకుడు మాత్రమే సర్పంచ్ అయ్యే అవ కాశాలు మెండుగా కనిపిస్తు న్నాయి. గ్రామపంచాయతీ ఎ న్నికలకు నోటిఫికేషన్ విడుద ల కావడంతో గ్రామాల్లో ఒక్క సారిగా అలజడి నెలకొంది. వి విధ పార్టీల నాయకులు ఎన్ని కల రంగంలోకి దిగేందుకు సిద్ద మవుతున్నారు. సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామస్థా యిలో తమ పట్టును సాధించు కునేందుకు నేతలు సిద్ధమవు తున్నారు. నామినేషన్ల ప్రక్రియ దగ్గరలోనే తేదీ ఉండడం వల్ల నాయకులు హడావుడి చేస్తు న్నారు. ఈనెల 27 నుంచి మొ దటి విడత పంచాయతీ ఎన్ని కలకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. ఈ గ్రామపంచా యతీ ఎన్నికలు తెలంగాణ రా ష్ట్రంలో మూడు విడుతలుగా జరగనున్నాయి. మొదటి విడ త డిసెంబర్ 11న, రెండో విడ త డిసెంబర్ 14న డిసెంబర్ 17న ఎన్నికలు జరగనున్నా యి.



# జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ. గా బి.రాజన్న బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల, 25,నవంబర్ ( ప్రజా జ్యోతి ):** టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. జిల్లా ఎస్.ఈ.గా నియమితులైన బి. రాజన్న బాధ్యతలను స్వీకరించారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# కొట్రంగి రాములు మృతికి కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ(ఎం) సిర్పూర్(టి) నియోజకవర్గ ఇంచార్జి ముంజం ఆనంద్ కుమార్**

**సిర్పూర్ (టి) ప్రజా జ్యోతి ప్రతినిధి నవంబర్ 25:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం చింత గూడ గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ కొట్రంగి రాములు మృతికి బాధ్యులైన విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో పాటు అక్రమంగా కంకర నిల్వ చేస్తున్న ఇటుక బట్టీ యాజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సిపిఐ,(ఎం) నియోజకవర్గ ఇన్చార్జి ముంజం ఆనంద్ కుమార్ అనంతరం వారు మాట్లాడుతూ ఆర్ అండ్ బి రహదారికి అతి సమీపంలో గత కొన్నేళ్ల నుండి కంకర నిల్వ చేసి తిరిగి అమ్ము కుంటూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న ఆ ఇటుక బట్టి యజమాని తీరు పట్ల అధికా రులు ఎందుకు మౌనం పాటిస్తు న్నారని అన్నారు. ఆ ఇటుక బట్టి వద్ద అక్రమంగా నిల్వ చేస్తున్న కంకర కుప్పలకు అతి తక్కువ ఎత్తు నుండి 11కెవి విద్యుత్ వైరు వెళుతున్నా ట్రాన్స్ కో అధికారులు ఎందుకు ఆ యాజమానిని హెచ్చరికలు జారీ చేయలేదని అన్నారు.వారం రోజుల క్రితం ఇదే స్థలంలో ఇదే టిప్పర్, ఇదే డ్రైవర్ విద్యుత్ షాక్ కు గురై తృటిలో తప్పించుకున్నాడని అన్నారు. అయినా ఆ యాజమాని జాగ్రత్త లు పాటించకుండా ఉండడాన్ని . ట్రాన్స్ కో అధికారులు యాజ మానిపై అపుడే ఎందుకు చర్యస్లు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకుముందే అతనిపై చెత్తని చర్యలు తీసుకుంటే ఈరోజు రాములు బ్రతికి ఉండే అవకాశం ఉంటుండేదని ఇతని మృతికి యాజమానితో పాటు ట్రాన్స్ కో, ఆర్ అండ్ బి అధికా రులు అందరూ బాధ్యత వహిం చాలని అన్నారు.మృతుని కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మార్కెట్ లో పోగొట్టుకున్న మొబైల్ ఫోను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించిన వాంకిడి ఎస్సై మహేందర్



**సిర్పూర్(టి) నవంబర్ 25, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామా నికి చెందిన రోహిత్ తన పోకో ఎస్ టూ సెల్ఫోన్ ను వాంకిడి మార్కెట్ లో పోగొట్టుకున్నారని వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం పోలీసులు మంగ ళవారం పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ను ట్రేస్ చేసి బాధితుడికి తిరిగి అందజే శామని వాంకిడి ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగావాంకిడి ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్ పోయిన వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు చేస్తే ట్రేస్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ను ఎస్ఐ మహేందర్ అభినందించారు.

# వడ్డీ లేని రుణాలను సద్విని యోగం చేసుకోండి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 25, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను మహిళలు సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపు నిచ్చారు. మంగళ వారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహా యక సంఘాల (ఎస్ ఎచ్ జీ) మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదన పు కలెక్టర్లు శ్యామలాదేవి, రా జేశ్వర్‌లతో కలిసి ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ, మహిళ లను వ్యాపారాల వైపు దారి తీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయిం చిన 3.03 కోట్లు విలువైన రు ణాలకు ముఖ్య మంత్రికి ధన్య వాదాలు తెలిపారు. రుణాల ను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలకు సూచించారు. ఎస్ ఎచ్ జీ ల ను దత్తత తీసుకుని వ్యాపారా భివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లా డుతూ, కుటుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని పేర్కొ న్నారు. ఎస్ ఎచ్ జి మహిళ లు బస్సులు, పెట్రోల్ పంపులు వంటి రంగాల్లో కూడా యజ మానులు అయ్యే అవకాశాల ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిం దని తెలిపారు.మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, పొదు పు అలవాటు పెంపొందించు కోవాలని అదనపు కలెక్టర్ రా జేశ్వర్ సూచించారు. అనంత రం ఎమ్మెల్యే, అధికారులు కలి సి 3.03 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహి ళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల స భ్యులు, తదితరులు పాల్గొ న్నారు.

# జిసిసి సొసైటీలను బలోపేతం చేయాలి

**జీసీసీ సొసైటీ ల సర్వసభ్య సమావేశం తీర్మానం**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 25, (ప్రజా జ్యోతి):** గిరిజన సహకార సంస్థ ఆధ్వ ర్యంలో ఉన్న జి పిసిఎంఎస్ సొసైటీలను మరింత బలోపే తం చేయాలని, జిసిసి ఆధ్వ ర్యంలో గ్రామీణ ప్రాంతాలలో కొన సాగుతున్న డిఆర్ డిపో లలో ప్రజలకు అవసరమయ్యే ఇతర వస్తు సామాగ్రిలను కూ డా విక్రయించాలని సమావేశం నిర్ణయించింది.వ ంగళవారం ఆదిలాబాద్, ఇచ్చోడ జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక స హకార మార్కెటింగ్ సొసైటీ) సర్వ సభ్య సమావేశాలను గిరిజన సహకార సంస్థ (జీసీ సీ) ఉట్నూర్ డివిజనల్ మేనే జర్, చైర్మన్ సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను సంబంధిత మేనేజర్లు చదివి వినిపించారు. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరుపున మా రుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్ డిపో లను బలోపే తం చేసి, బియ్యం తో పాటు ఇ తర నిత్యావసర వస్తువులు త క్కువ ధరలకే అందించేలా చే యాలనీ, అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని, ధాన్యం, కందులు, మొక్క జొ న్న, సొయా వంటి పంటల కొ నుగోలు కేంద్రాలు ఏర్పాటు చే యా లనీ తీర్మానించారు. అవ సరమైన చోట గోడౌన్ లు రేపై ర్స్ చేయాలనీ, వాటికీ సంబం ధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీస్కొని, పనులు ప్రారంభించాలని తీర్మానించా రు. జీసీసీ కి సంబంధించిన ఆస్తులని, భూములను కాపా డటానికి రక్షణ చర్యలు తీసు కోవటానికి తీర్మానించారు. జీ సీసీ సంస్థ అభివృద్ధి పథం లో పయనించాలని, సిబ్బంది అం దరు కలిసి కృషి చేయాలనీ, ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో మేనేజర్లు ఇ స్తారి, గులాబ్ సింగ్, ఆదిలా బాద్, ఇచ్చోడ సొసైటీ ల సి బ్బంది, డివిజనల్ సిబ్బంది, అధికార, అనధికార సభ్యులు పాల్గొన్నారు.

# రైతుకు బి ఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 25,( ప్రజా జ్యోతి):** రైతుల సమస్యల పరిష్కారా నికి బి ఆర్ఎస్ పార్టీ ,ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకైనా సి ద్ధంగా ఉంటుందని, రైతులు అ ధైర్య పడవద్దు అని మాజీ మం త్రి జోగు రామన్న అన్నారు. జై నథ్ మండల్ కరింజ కె, గ్రామా నికి చెందిన రైతులు మాజీ మంత్రి జోగు రామన్న నీ మం గళవారం శాంతినగర్ లోని త న నివాసంలో కలిసి శాలువా తో ఘనంగా సత్కరించారు. మార్కెట్ యార్డులో రైతులు వేలిముద్ర నిబంధనతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు బాంధవు డిగా మాజీ మంత్రి జోగు రామ న్న రైతుల పక్షాన నిలబడి నిర సన ఆందోళన కార్యక్రమా ల తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేలిముద్ర నిబంధనను తొల గించడం ద్వారా రైతు కుటుం బాలు ఎదుర్కొనే ఇబ్బంది దూ రం చేయగలిగారని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతు ల పక్షాన కేటీఆర్ హరీష్ రావు మాజీ మంత్రి జోగు రామన్న జాతీయ రహదారి దిగ్బంధం, బేలా జాతీయ రహదారిపై రా స్తారోకో, రైతుల పక్షాన కేటీఆర్ పర్యటన వంటి కార్యక్రమాలు రైతులకు ఎంతో అండగా నిలి చాయని రైతులు వారి అభిప్రా యాన్ని వెల్లగట్టారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లా డుతూ రైతులు ఇబ్బందులు గురి అవుతా ఉంటే స్థానిక ఎం పీ ఎమ్మెల్యే కూడు గోనకు మద్దతిస్తున్నారే తప్ప రైతుల ఎదుర్కొంటున్న సమస్యపై ముందుకు రాకపోవడం శోచనీ యమన్నారు. రైతులు ఎప్పు డూ అధైర్య పడవద్దని రైతుల కు టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, రైతుల సమస్యలపై ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడుతూ రై తులకు న్యాయం జరిగేంత వ రకు బి ఆర్ఎస్ పార్టీ పోరాడు తుందని అన్నారు. రైతుల ప క్షాన నిలబడని కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు స్థానిక సంస్థ ఎ న్నికల్లో రైతులు గట్టి గుణపా ఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా రన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్. పాల్గొన్నారు.

# సమాజ భద్రతలో నేర ని యం త్రణ ముఖ్యమైనది

**విధులలో చురుకుతనం, నిజా యితీ, క్రమశిక్షణ, సమయపా లన పాటించాలి**

**పోలీస్ యూనిఫామ్ సమాజం లో గౌరవ ప్రతిష్టలు పెంచుతుం ది**

**ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా పటి ష్ట చర్యలు చేపట్టాలి**

**దొంగతనాలు, ఆర్థిక నేరాలు జరగకుండా, రాయితీ బియ్యం తరలకుండా ప్రత్యేక శ్రద్ధ వ హించాలి**

**ప్రజలలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచేలా విధుల నిర్వహణ చే పట్టాలి**

**పట్టణంలో నమోదైన ప్రతి ఒ క్క కేసు వివరాలను క్షుణ్ణంగా పరిశీలన**

**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 25, (ప్రజా జ్యోతి):** ప్రజలలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విధులు నిర్వహా ణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన ఐపిఎస్ తెలిపా రు.వార్షిక తనిఖీలలో భాగంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ తనిఖీ నిర్వహించారు. మొ ద టగా పూల మొక్కతో ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ సిఐ బి సునీల్ కు మార్, జిల్లా ఎస్పీ ని సాదరం గా ఆహ్వానించారు. పరిసరా లను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాహనా లను పరిశీలించి వాటి స్థితిగ తులపై విచారించారు. రిసెప్షన్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదు దా రుల పట్ల గౌరవంగా వ్యవహరి స్తూ వార్డు పోలీస్ ఆఫీసర్ కు కేటాయించి విచారణ చేపట్టా లన్నారు. పట్టణంలో వార్డు పో లీస్ ఆఫీసర్ ప్రతిరోజు సంచరి స్తూ ఆసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని రాబట్టాలన్నా రు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బా ధితుల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ, బాధి తులకు తగ్గ న్యాయం చేయా లన్నారు. పోలీస్ స్టేషన్ సి బ్బందిచే పరేడ్ నిర్వర్తించి పరే డ్ ద్వారా శారీరక మానసిక దృ ఢత్వం లభిస్తుందన్నారు. పోలీ స్ స్టేషన్లో లో ఉన్న శివాలయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. సిబ్బందితో మాట్లా డుతూ విధులలో ఎలాంటి నిర్ల క్ష్యం వహించకూడదని తెలిపా రు. ప్రజలతో నీతి నిజాయితీ తో నడుచుకోవాలని, విధుల లో సమయపాలన, క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని, పై అధి కారి ఆదేశించిన ఆదేశాలను తుచా - తప్పకుండా పాటించా లని తెలిపారు. పట్టణంలో రా త్రి సమయాలలో ఓపెన్ డ్రింకిం గ్ డ్రంక్ అండ్ డ్రైవ్ జరగకుం డా పటిష్టమైన చర్యలను తీ సు కోవాలన్నారు. గంజాయి ల భ్యం కాకుండా, గంజాయి రహి త జిల్లాను సృష్టించేందుకు ప్ర తి ఒక్కరు కృషి చేయాలన్నా రు. గంజాయి పండించినా, సే వించినా, రవాణా చేసినా, వ్యాపారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ నే ఉండాలన్నారు. వర్టికల్ వి ధానం ద్వారా ఎవరికి కేటా యించిన విధులు వారు సక్ర మంగా నిర్వర్తించాలన్నారు. పోలీసు పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా వీధుల నిర్వర్తన ఉండాలని, పోలీసు ను కించపరిచే విధంగా ప్రవర్తిం చిన వారిపై కఠినంగా వ్యవహా రించాలన్నారు. రౌడీలను సస్పె క్ట్ లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వారి కదలికలను కట్టడి చేస్తూ ఉండాలన్నారు. న్యాయ స్థానం లో నేరస్తులకు శిక్షలు ప డినప్పుడు, సమాజం మంచి ప్రవర్తన కై అడుగులు పడతా యన్నారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి కేసు పూ ర్వపరాలు దర్యాప్తు పరిశోధన పై వివరాలను సమీక్షించారు. ఎలాంటి పెండెన్సీ లేకుండా ద ర్యాప్తు చేసి నేరస్తులకు శిక్షలు పడే విధంగా విచారణ చేపట్టా లన్నారు. విధులను ఉత్తమ ప్ర తిభ కనబరిచిన సిబ్బందికి నగ దు రివార్డులను ప్రశంస పత్రాల ను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గస్తీ నిర్వ హిస్తున్న సమయంలో దొంగల ను పట్టుకుంటూ, ఆర్థిక నేరాల అరికట్టడంలో డైల్ హండ్రెడ్, మరియు పెట్రో కార్ సిబ్బంది చురుకుగా విధులను నిర్వర్తిం చాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎ ల్ జీవన్ రెడ్డి, సీఐ బి సునీల్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, రమ్య, ఇసాక్ అలీ, హ రుణ్ అలీ పోలీస్ స్టేషన్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

